## ప్రవేశ నిబంధనలు :

**M.Com., కోర్సులో ప్రవేశం కోరు విద్యార్థినీ, విద్యార్థులు ఈ క్రింది అంశాలను గమనించవలెను.**

**ఆదికవి నన్నయ యూనివర్శిటీ పిజి కోర్సుల ప్రవేశపరీక్ష (AKNUCET)**
**ఏప్రిల్/మే-2018 నెలలో నిర్వహిస్తారు. సదరు ప్రవేశపరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు కౌన్సిలింగ్‌కు హాజరైన వారికి మాత్రమే ఫీజు రీఎంబర్స్‌మెంట్ వర్తిస్తుంది.**

- ❖ఏలూరులోనే ఉండి చదవాలని కోరుకునే విద్యార్థులకు బి.సి., ఎస్.సి., & ఎస్.టి. వెల్ఫేర్ హాస్టల్స్‌లో ప్రవేశం లభిస్తుంది.
- ❖విద్యార్థినీ విద్యార్థులకు విడివిడిగా హాస్టల్ సౌకర్యం కలదు.
- ❖కళాశాల యాజమాన్యం ప్రత్యేకించి ప్రాంగణ నియామకాలకోసం ప్రత్యేక విభాగం ఏర్పరచి విద్యార్థులు ఉన్నత స్థానాలలో స్థిరపడేందుకు అహర్నిశలు కృషిచేస్తుంది.

**మరిన్ని వివరములకు సంప్రదించండి**
**ఫోన్ నం : 08812-232137,**
**సెల్ : 99512 86844, 99483 66226**



**P G DEPARTMENT OF COMMERCE**
**SIR C.R.REDDY COLLEGE**
**ELURU - 534 007 AP.**
Thrice Accredited at level 'A' by NAAC, Bangalore
e-mail: sircrrpgcourses@gmail.com

# వాణిజ్యశాస్త్ర విభాగం (M.Com.)

## పిజి కోర్సులు

## సర్ సి.ఆర్.రెడ్డి కళాశాల, ఏలూరు.

Thrice Accredited at level 'A' by NAAC, Bangalore
Affiliated to Aadikavinannaya University, Rajahmahendravaram

వాణిజ్యశాస్త్రానికి గత రెండు శతాబ్దాలకాలం నుండి ఆదరణ వుంది. పారిశ్రామికీకరణతో ఈ రంగానికి ప్రాధాన్యం పెరిగింది. 20వ శతాబ్దం చివరిలో కేంద్ర ప్రభుత్వం అవలంబించిన ప్రపంచీకరణ, ప్రయివేటీకరణ మరియు సరళీకృత ఆర్థిక విధానాల నేపథ్యంలో వాణిజ్యశాస్త్రానికి అపారమైన ప్రాచుర్యం లభించింది. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన మేకిన్ ఇండియా నినాదంతో పారిశ్రామిక రంగానికి మంచి ఊతం మరియు ప్రోత్సాహం లభించింది. దీనికి అనుగుణంగా వాణిజ్యశాస్త్ర విద్యకు ఉన్న ప్రాముఖ్యత రెట్టింపు అయ్యింది. వ్యాపార సంస్థల ఖాతాల నిర్వహణలోగానీ, ఇటీవల ప్రవేశపెట్టబడిన వస్తుసేవల పన్ను **(GST)** మదింపులోగానీ వాణిజ్యశాస్త్రం యొక్క పాత్ర గణనీయమైనది. ఇదే విధంగా ప్రత్యక్షపన్నుల మదింపు, అకౌంటింగ్ మరియు ఆడిట్ రంగాలలో వాణిజ్యశాస్త్రం అందించే సేవలు విస్తృతమైనవి.

పశ్చిమగోదావరి జిల్లా మరియు పరిసర ప్రాంతవాసులకు ఉన్నత విద్యా అవకాశాలను అందుబాటులోకి తేవాలనే సదుద్దేశ్యంతో దాతలు, పురప్రముఖులు, సంఘ సేవకులు, మరియు విద్యావేత్తల ఉమ్మడి కృషితో జూలై, 4,1945 వ సంవత్సరంలో సర్ సి.ఆర్.రెడ్డి కళాశాల ఆవిర్భవించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం తొలి ఉపాధ్యక్షులు, విద్యావేత్త, సర్ కట్టమంచి రామలింగారెడ్డి గారి అమృత హస్తాలతో వారి పేరున కళాశాల ప్రారంభించబడింది. అనతికాలంలో అనేక కోర్సులు ఈ కళాశాలలో ప్రారంభించబడ్డాయి.

విద్యాభివృద్ధి పట్ల యాజమాన్యానికి ఉన్న ఆసక్తి కారణంగా అనేక కాలేజీలు కాలానుగుణంగా ప్రారంభించబడ్డాయి. సర్ సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, బి.ఇడి., ఫార్మశీ, మహిళా కళాశాల, పబ్లిక్‌స్కూల్ వంటి సంస్థలస్థాపన ద్వారా విద్యార్థి లోకానికి చక్కటి విద్యావకాశాలను అందుబాటులోకి తేవటం జరిగింది ప్రస్తుత పాలకవర్గ అధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి రాంబాబుగారు, కార్యదర్శి శ్రీ ఎన్.వి.కె.దుర్గారావు గార్ల సారథ్యంలో ఈ విద్యాసంస్థలు అన్నీ గణనీయమైనటువంటి అభివృద్ధిని సాధిస్తున్నాయి.

సర్ సి.ఆర్.రెడ్డి కళాశాలలో ఉన్న సౌకర్యాలను మరియు సిబ్బంది సామర్థ్యాన్ని పరిగణించి యూనివర్శిటీ గ్రాంట్ల సంఘం **(UGC)** "స్వయంప్రతిపత్తి" **(AUTONOMOUS)** హోదాను కల్పించింది. ఆదేవిధంగా ఈ కళాశాల, **'NAAC'** బెంగళూరువారి నుండి 3 సార్లు **'A'** గ్రేడ్ కళాశాలగా గుర్తింపు పొందింది.

1970 దశాబ్ధంలో పోస్టుగ్రాడ్యుయేట్ విద్య విశ్వవిద్యాలయాలలో మాత్రమే అందుబాటులో వుండి పరిమిత సంఖ్యలో సీట్లు ఉండేవి. సర్ సి.ఆర్.రెడ్డి కళాశాల యాజమాన్యం ఈ ప్రాంత విద్యార్థులకు పోస్టుగ్రాడ్యుయేట్ విద్య అందుబాటులోకి తీసుకురావలనే సదుద్దేశ్యంతో జరిపిన అవిశ్రాంత కృషి కారణంగా ఎం.కామ్., కోర్సును ప్రారంభించడానికి, ఆంధ్ర విశ్వవిద్యాలయం 1971వ సం॥లో అనుమతిని ఇచ్చింది. విద్యార్థుల నుంచి వచ్చిన విన్నపాలను పరిగణిస్తూ సర్ సి.ఆర్.రెడ్డి విద్యాసంస్థల యాజమాన్యం మరికొన్ని పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులు స్థాపనకు నడుం బిగించింది, నాటి పాలకవర్గ అధ్యక్షులు స్వర్గీయ అల్లూరి బాపినీడుగారి అవిరళ కృషి ఫలితంగా ఎం.ఎ.ఎకనామిక్స్, పాలిటిక్స్, ఆర్గానిక్ కెమిస్ట్రీ, అనలిటికల్ కెమిస్ట్రీ మరియు ఎం.ఎ.ఇంగ్లీష్ కోర్సుల ప్రారంభానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం సమ్మతిని తెలిపి అనుమతి మంజూరు చేసింది.

సుమారు 50 సం॥లు చరిత్ర కలిగి, ఆంధ్ర విశ్వవిద్యాలయ పరిధిలోనే మొట్ట మొదటిసారిగా సర్ సి.ఆర్.రెడ్డి కళాశాలలో స్థాపించబడిన ఎం.కామ్., కోర్సు ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలను అందుబాటులోకి తెచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎం.కామ్., విభాగానికి గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ గుర్తింపు 1981లో కలగజేసింది. నిష్ణాతులైన అధ్యాపకులు, లైబ్రరీ మరియు ఇతర సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ఆంధ్ర విశ్వవిద్యాలయం శాశ్వత అనుబంధ హోదాను 1992లో కల్పించింది. ఈ నాలుగున్నర దశాబ్దాల కాలంలో వేలాదిమంది విద్యార్థులు ఉన్నత తరగతిలో ఉత్తీర్ణులవ్వడమే కాక సంఘంలో మంచి ఉద్యోగాలను సంపాదించుకోగలిగారు. అనేకమంది విద్యార్థులు సంఘంలో మరియు రాజకీయాలలో గుర్తింపుపొంది ఉన్నత శిఖరాలను అధిరోహించారు. అత్యున్నతశ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ప్రదానం చేయబడే ప్రతిభాపురస్కార గ్రహీతలుగా గుర్తింపు పొందారు. ప్రతిభావంతులైన కొందరు విద్యార్థులు విశ్వవిద్యాలయం నుంచి బంగారు పతకాలను అందుకున్నారు.

**ఎం.కామ్ కోర్సులో చేరే విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దేందుకు కళాశాలలో అనేక కార్యక్రమాలు నిర్వహించబడుచున్నాయి.**

**పాఠ్యాంశాల బోధనతో పాటు తరగతి గదిలో సెమినార్లు ఏర్పాటు చేయడం.**

**వివిధ రంగాలలో అనుభవజ్ఞులచే గెస్ట్‌లెక్చర్లు ఇప్పించడం.**

**కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలను నిర్వహించడం.**

**వ్యక్తిత్వ వికాస కార్యక్రమాల నిర్వహణ**

**సిలబస్‌లో లేకపోయినప్పటికీ నామమాత్రపు రుసుముతో**
**2వ సెమిస్టర్‌లో "MS Office" కోర్సును,**
**4వ సెమిస్టర్‌లో "TALLY" కోర్సును అందించడం జరుగుతుంది.**

**క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌కు విద్యార్థులను సిద్ధం చేయడం.**

**M.Com లో పట్టా పొందిన విద్యార్థులకు నేటి ఉద్యోగ రంగంలో అనేక అవకాశాలు వున్నాయి.**

- విద్యాలయ అధ్యాపకులుగా చేరేందుకు అర్హులు.
- వ్యాపార మరియు పారిశ్రామిక సంస్థలలో అకౌంటెంట్‌లుగా చేరడానికి అర్హులు.
- పేరొందిన ఆడిట్ సంస్థలలో సహాయకులుగా అర్హులు.
- అధ్యాపక వృత్తిని ఎంచుకునేవారు ఎం.ఫిల్., పి.హెచ్.డి. కోర్సులు చేయడానికి అర్హులు.
- ప్రభుత్వ, ప్రయివేటు మరియు సహకార బ్యాంకులలో ఉద్యోగాలకు అర్హులు.